క్లుప్తంగా

దళితబంధు అమలు చేయాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న దళితులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కూకుట్లపల్లిలో దళితబంధు అమలు చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి గ్రామ దళితులు వినతి పత్రం ఇచ్చారు. సోమవారం కూకుట్లపల్లికి ఎమ్మెల్యే వచ్చిన సందర్భంగా గ్రామ దళితులు సమేల్, దావిద్, పోచయ్య, ఎల్లయ్య రాములు, కుమార్, యాదగిరి, ఏసు తదితరులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేశారు. గ్రామంలో సుమారు వంద కుటుంబాల ఉన్నాయని, దళిత బంధు అమలు చేసి ఆదుకోవాలని కోరారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన


మాట్లాడుతున్న కవిత

కౌడిపల్లి(నర్సాపూర్): బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని మహిళ శక్తి కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ కవిత తెలిపారు. సోమవారం మండలంలోని రాయిలాపూర్ ఉన్నత పాఠశాలలో బాలికలకు బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బాలికలు ఇతరులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్యవివాహాలు చేసుకోవద్దన్నారు. పెళ్ళీడు వచ్చాకే పెళ్ళి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ లక్ష్మి, హెచ్‌ఎం బాలరాజు, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి పాల్గొన్నారు

మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



అల్లాదుర్గం(మెదక్): మండలానికి ప్రభుత్వం మైనార్టీ కార్పొరేషన్ కింద రెండు యూనిట్లు మంజూరు చేసింది. రెండు యూనిట్లకు 115 మంది రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి అల్లాదుర్గం ఎస్‌బీఐ, గడిపెద్దాపూర్ సెంట్రల్ బ్యాంకు అధికారులు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. వందల మంది యువతి, యువకులు ఉపాధి కోసం కార్పొరేషన్ రుణాల మంజూరు దరఖాస్తు చేసుకున్నారు. బ్యాంకు అధికారులు యువతీ, యువకులకు ఇంటర్వ్యూలు చేశారు. ఈ రుణాలు మంజూరు చేస్తే ఏలాంటి ఉపాధి పనులు నిర్వహిస్తారని అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గడి పెద్దాపూర్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ప్రఖ్యాత్, ఎంపీడీఓ విజయభాస్కర్ రెడ్డి, సూపరింటెండెంట్ శంకర్ పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

రామాయంపేట(మెదక్): మండలంలోని కాట్రియాల గ్రామంలో సోమవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, తన సిబ్బందితో పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించారు. సుమారు వంద పశువులకు చికిత్సలు నిర్వహించినట్లు డాక్టర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపర్చుకోవాలని డాక్టర్ సూచించారు. కార్యక్రమంలో విజయ డైయిరీ మేనేజర్ రజిత, సూపర్‌వైజర్ శ్రీనివాసరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాల మిత్ర, సర్పంచ్ మైలారం శ్యాం, ఉపసర్పంచ్ స్రవంతి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ప్రారంభం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా క్రీడా పోటీలను నిర్వహించగా ఎంపీపీ దలావత్ రాజునాయక్, తహసీల్దార్ కమలాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వాలీబాల్, కబడ్డీ, కోకో క్రీడలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కవిత, సర్పంచ్‌లు కుర్మ శేఖులు, ఎల్లం, హెచ్‌ఎం బాలరాజు, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రామాగౌడ్, మాజీ ఉపసర్పంచ్ సంజీవ్, నాయకులు అమర్‌సింగ్, సంతోశ్, పీఈటీ కృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహిళా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

పెద్దశంకరంపేట(మెదక్): పేట మండల ఆర్య వైశ్య మహిళా సంఘం నూతన కార్యవర్గాన్ని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రాగి వనజ ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల మహిళా సంఘం అధ్యక్షురాలుగా రాగం అర్చన, ప్రధాన కార్యదర్శిగా చకిలం విశాల, కోశాధికారిగా కన్నయ్యగారి లక్ష్మిని ఎన్నుకున్నారు. అనంతరం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.

సమస్యలు పరిష్కారమయ్యేనా..?

- ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీస్‌లో కీలక పోస్టులు ఖాళీ
- జేఏఓ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయని వైనం


పెద్దశంకరంపేట సబ్ ఎలక్ట్రిసిటీ కార్యాలయం


ఖాళీగా ఉన్న జేఏఓ కుర్చీ

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేట మండల సబ్ ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయంలో కీలక పోస్టులు ఖాళీగా ఉండడంతో విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేట ఈఆర్‌ఓ(ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీస్)లో జూనియర్ అకౌంట్ ఆఫీసర్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్‌ల పోస్టులు ఖాళీగా ఉండడంతో విద్యుత్ వినియోగదారులు జిల్లా కేంద్రం మెదక్‌కు వెళ్లి తమ ఫిర్యాదులను అందజేయాల్సి ఉంది. పెద్దశంకరంపేట ఈఆర్‌ఓ కార్యాలయంలో అధికారులను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు.

సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిందే..

పెద్దశంకరంపేట మండల కేంద్రం ప్రతీ రోజు విస్తరిస్తోంది. ఈ మండలంలో 27 గ్రామపంచాయితీలున్నాయి. ఇక్కడ 133/11 కేవీ సబ్‌స్టేషన్‌తో పాటు పలు 33 కేవీ సబ్‌స్టేషన్‌లు ఉన్నాయి. నిత్యం ఎక్కడో ఒక చోట విద్యుత్ సమస్య తలెత్తూ ఉంటుంది. ఏదైనా సమస్య వస్తే లైన్‌మెన్‌లు ఆపరేటర్లే సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఇక్కడ రెగ్యులర్ విద్యుత్ ఏఈ అరుణ్‌కుమార్‌ను ఇటీవల నూతన రిక్రూట్‌మెంట్‌లో భాగంగా నియమించారు. అతను గత నెల రోజులుగా వ్యక్తిగత సెలవుపై వెళ్లారు. ఇక్కడ సబ్ ఇంజనీర్‌కు అదనపు ఏఈగా బాధ్యతలు అప్పగించారు. గత ఏడాది క్రితం ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన జెఏఓ స్థానంలో ఇప్పటి వరకు ఎవరిని నియమించలేదు. సిబ్బంది తక్కువగా ఉండడంతో విద్యుత్ వినియోగదారులు అవస్థలు ఎదుర్కొవాల్సి వస్తోంది. బిల్లుల సమస్యతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించుకోవాలంటే జిల్లా కేంద్రమైన విద్యుత్ కార్యాలయానికి వెళ్లక తప్పని పరిస్థితి నెలకొంది. ఇది వ్యయప్రయాసాలతో పాటు సమయం కూడా విని యోగదారులను ఇబ్బందులకు గురిచేస్తుంది. ప్రభుత్వం, జిల్లాస్థాయి అధికారులు వెంటనే పెద్దశంకరంపేట సబ్ ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అకౌంట్ ఆఫీసర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లను వెంటనే నియమించాలని విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

పెద్దశంకరంపేట ఈఆర్‌ఓ(ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీస్)లో సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రమోషన్లు వస్తే సిబ్బంది భర్తీ అయ్యే అవకాశం ఉంది. త్వరలో ఇక్కడ జేఏఓతో పాటు సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లను నియమించేలా చర్యలు చేపడతాం.

పరమేశ్వరప్ప, ఇన్‌చార్జ్ ఏఓ, మెదక్

అందరి సంక్షేమానికి ప్రధాని కృషి

కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా


మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా

నర్సాపూర్: దేశంలోని అన్ని కులాలు, వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరిపాలన చేస్తున్నారని కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ కుల సంఘాల ప్రతినిధులతో మండలంలోని పెద్దచింతకుంట గ్రామంలోని శ్రీ శ్రీనివాస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో క్షేత్రస్థాయిలో రెండు రోజులుగా పర్యటిస్తున్నానని తెలిపారు. అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హామీల అమలులో విఫలం చెందారని, డబుల్ బెడ్రూం ఇవ్వడంలో సీఎం విఫలం చెందారని ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయిపల్లి గోపి మాట్లాడుతూ.. 2014 ఎన్నికలప్పుడు నర్సాపూర్‌లో ఎన్నికల సభలో సీఎం కేసీఆర్ పాల్గొని నర్సాపూర్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించి అనేక హామీలు ఇచ్చారని, వాటిని ఎన్నికల అనంతరం విస్మరించారని ఆరోపించారు. నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. సమావేశానికి బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మల్లేశ్‌గౌడ్ అధ్యక్షత వహించగా, పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయిపల్లిగోపి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురలీయాదవ్, నియోజకవర్గ పార్టీ పాలక్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ జయశ్రీ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంగిరెడ్డి, పార్టీ నాయకులు రమేశ్‌గౌడ్, సురేశ్, బాల్‌రెడ్డి, రఘువీరారెడ్డి, నర్సింహనాయక్, రాజేందర్, బుచ్చేష్‌యాదవ్, యాదగిరి, ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్, నల్లరవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా పలు కుల సంఘాల ప్రతినిధులు కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలాకు వినతిపత్రాలు ఇచ్చి, సన్మానించారు. బైపాస్ రోడ్డు వద్దని కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేత

రామాయంపేట(మెదక్): మెదక్‌నుంచి సిద్దిపేట మీదుగా ఎల్కతుర్తి వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారికి సంబంధించి రామాయంపేట వద్ద బైపాస్ రోడ్డు నిర్మించొద్దని భూములు కోల్పోతున్న రైతులు కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న రహదారి గుండానే జాతీయ రహదారి నిర్మించాలని, బైపాస్ రోడ్డు నిర్మించే ఆలోచనవద్దని వారు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు వారు మంత్రితోపాటు దుబ్బాక ఎమ్మెల్యేకు కూడా వినతిపత్రం అందజేశారు. తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు విజ్ఞప్తిచేశారు.

విగ్రహ ప్రతిష్ఠలో అందరు భాగస్వాములు కావాలి


ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా శివ్వంపేటలో ప్రతిష్ఠించనున్న బగలాముఖీ అమ్మవారి శక్తిపీఠం కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. వచ్చే నెల 8 నుంచి 10 వరకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఆహ్వాన పత్రికను సోమవారం శివ్వంపేటలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బగలాముఖీ ఉపాసకుడు, వేద పండితుడు శాస్త్రుల వేంకటేశ్వరశర్మ, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మన్సూర్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పైడి శ్రీధర్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, గ్రామస్తులు, బగలాముఖీ భక్తులు పాల్గొన్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్‌ఆర్‌ఎం సుదర్శన్

ఏడుపాయల జాతర బస్టాండ్ స్థల పరిశీలన

కొల్చారం(నర్సాపూర్): ఫిబ్రవరి 18 మహాశివరాత్రి సందర్భంగా ప్రారంభమయ్యే ఏడుపాయల వనదుర్గ జాతర ఏర్పాట్లలో భాగంగా మండలంలోని టేకుల గడ్డ వైపు ఏర్పాటు చేయనున్న బస్టాండ్ స్థలాన్ని మెదక్ రీజియన్ రీజనల్ మేనేజర్ సుదర్శన్ సోమవారం పరిశీలించారు. ఆయన వెంట డీఎం రవిచంద్రన్, సిబ్బంది ఉన్నారు.

సామూహిక కుంకుమార్చన

పెద్దశంకరంపేట(మెదక్): వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సోమవారం పెద్దశంకరంపేటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. వీర బ్రాహ్మణుల పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి పీఠం ఎదుట కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ గుప్తా మాట్లాడుతూ... అహింస మార్గమే మానవాళికి శ్రేయస్కరమని, చరిత్రలో తొలి త్యాగశీలిగా ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి అన్నారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ప్రకాశం, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గంగాధర్, బాధ్యులు రవీందర్, అనిల్, సిద్దు నర్సింలు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.


సామూహిక కుంకుమార్చన చేస్తున్న మహిళలు

సకాలంలో వేతనాలు చెల్లించాలి

మనోహరాబాద్(తూప్రాన్): ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని గజ్వేల్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు నాగరాజు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో మండల ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు సతీశ్‌చారి విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు సరైన సమయంలో ఇవ్వటం లేదన్నారు. ప్రభుత్వంపై ఉద్యోగులు తిరగబడే రోజులు దగ్గర పడ్డాయన్నారు.

అదనపు వైద్యాధికారిగా వికాస్

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు ఇన్‌చార్జ్ వైద్యాధికారిగా వికాస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. రేగోడ్ పీహెచ్‌సీ వైద్యాధికారిగా పనిచేస్తున్న ఆయనకు పేట పీహెచ్‌సీ డ్రాయింగ్ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు తీసుకున్న సందర్భంగా స్థానిక సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష


డిపో ఎదుట దీక్ష చేస్తున్న నిరుద్యోగ యువకులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని చిన్నఘనపూర్ సమీపంలోని మద్యం ఆధారత నిల్వ కేంద్రం (ఐఎంఎల్ డిపో)లో హమాలీ పని కల్పించాలని నిరుద్యోగ యువకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం కూడా కొనసాగాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, తమ సమస్యను పరిష్కరించకపోతే దీక్షలు మరింత ఉధృతం చేస్తామని యువకులు హెచ్చరించారు.

సంక్షిప్త వార్తలు

◆ **సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం**

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరంలా మారిందని సర్పంచ్ గోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిట్కుల్ గ్రామానికి చెందిన ఎల్లమ్మగూడెం సుజాతకు రూ. 60 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సర్పంచ్ గోపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్, మాజీ ఎంపీటీసీ నారాగౌడ్, పద్మారావు, తదితరులు ఉన్నారు.

◆ **పండ్ల పంపిణీ**

నర్సాపూర్: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దివంగత జగన్నాథరావు వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం ఆయన తనయుడు తెలంగాణ పీసీసీ కార్యదర్శి శ్రీనివాస్‌రావుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్, అజమ్మత్, రవీగౌడ్, రషీద్, కౌన్సిలర్ రాంచందర్, ముదిరాజ్ సంఘం నాయకులు దండుదశరథ్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

◆ **టైబెల్టుల అందజేత**

చేగుంట(తూప్రాన్): మండలంలోని పొలంపల్లి ప్రాథమిక పాఠశాలలో సింజెంటా విత్తన పరిశ్రమ ప్రతినిధులు విద్యార్థులకు టైబెల్టులను అందించారు. కార్యక్రమంలో సింజెంటా ప్రతినిధి శ్రీనివాస్, హెచ్‌ఎం సిద్దిరాములు, ఉపాధ్యాయురాలు సుమలత, సింజెంటా సభ్యులు ఎల్లం, బాబు తదితరులు పాల్గొన్నారు.

◆ **బీమా చెక్కు అందజేత**

తూప్రాన్: ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా చెల్లించి మృతి చెందిన వ్యక్తి బాధిత కుటుంబానికి బీమా చెక్కు రూ.2లక్షలు అందజేశానని ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ శోభన్‌బాబు సోమవారం తెలిపారు. కార్యక్రమంలో సీఎస్‌పీ గడ్డం రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

◆ **విద్యాశాఖ డైరెక్టర్ తీరు మార్చుకోవాలి**

చిన్నశంకరంపేట(మెదక్): స్పౌజ్ ఉపాధ్యాయులను పట్టుకొని మీరు టీచర్లు.. రౌడీల అని వాఖ్యానించిన విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన వెంటనే తన వ్యాఖ్యాలను వెనక్కు తీసుకొని ఉపాధ్యాయులకు క్షమాపణ చేప్పాలని ఎస్‌టీయూ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ సోమవారం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వివ ప్రసాద్, జహిరొద్దీన్, మాధవి, భవాని పాల్గొన్నారు.

◆ **ఉచిత వైద్య శిబిరం**



నర్సాపూర్‌రూరల్: నర్సాపూర్ నియోజకవర్గంలోని మూసాపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూసాపేట్ సర్పంచ్ లావణ్యరవి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు వైద్యులు రాకేశ్ ప్రధాన వైద్యులు మాధురి, వైద్య పరీక్షలు నిర్వహించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ పరికిపండ్ల నరహరి ఆధ్వర్యంలో ఆలయ ఫౌండేషన్ గత కొన్నేళ్లుగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నదని మారేపల్లి లక్ష్మణ్ తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు మారేపల్లి లక్ష్మణ్, గొంట్యాల నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

◆ **విద్యార్థుల ప్రతిభ**



పెద్దశంకరంపేట(మెదక్): మెదక్ గుల్షన్ క్లబ్‌లో ఆదివారం జరిగిన కరాటే బెల్ట్ టెస్ట్‌లో జుకల్ విద్యార్థులు పలు బెల్టులు సాధించారు. ఈ బెల్ట్‌లో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొనగా, జుకల్ విద్యార్థులు గాయత్రి, శిరీష, శివ, చరణ్ (బ్రౌన్ సెకండ్ బెల్ట్), మహేశ్, మల్లేశ్ (పర్పుల్) బెల్ట్, కావ్య, భవానీ (బ్లూ) బెల్ట్, మధుప్రియ, పల్లవి, యోగ్య, మహేశ్వరి, సంతు, సంహెల్ (ఎల్లో బెల్ట్), హర్షవర్దన్ (ఆరంజ్) బెల్ట్‌లు సాధించారు. కార్యక్రమంలో కరాటే గ్రాండ్ మాస్టర్స్ నగేష, అశోక్, దినకర్, విద్య సాగర్ మాస్టర్స్ పాల్గొన్నారని మాస్టర్ పరశురామ్ తెలిపారు.

◆ **అభినందనలు**

నర్సాపూర్: మండలానికి చెందిన రామాగౌడ్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఆదివారం నియమితులైన సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనను సోమవారం అభినందించారు. తెలంగాణ పీసీసీ డెలిగెట్ ఆంజనేయులుగౌడ్, మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అశోక్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, పార్టీ నాయకులు అశోక్‌గౌడ్, మాణిక్యం తదితరులు రవిగౌడ్‌ను సన్మానించారు.

◆ **సీసీరోడ్ల పనులు ప్రారంభం**

చేగుంట(తూప్రాన్): మండలంలోని నడిమి తండాలో సీసీరోడ్ల నిర్మాణ పనులను ఎంపీపీ శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వాతి శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, ఎంపీటీసీ హోలీయానాయక్, వార్డుమెంబర్లు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రతీ ఒక్కరికి వైద్యం చేయించాలి'


శివ్వంపేట(నర్సాపూర్): కంటి పరీక్షలు చేయించుకుంటున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


అల్లాదుర్గం(మెదక్): తండాలో వివరాలు తెలుసుకుంటున్న అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

కౌడిపల్లి(నర్సాపూర్): కంటి వెలుగు పుణ్యకార్యక్రమని, ప్రతీ ఒక్కరికి వైద్యం చేయించాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కూకుట్లపల్లిలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ సుజాత అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డీపీఓ సాయిబాబా, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ కవితఅమర్‌సింగ్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, నర్సాపూర్ ఆత్మచైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ జ్యోతిరాజు, నాయకులు కాంతారావు, సుధీర్ రెడ్డి, వెంకన్న, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ శ్రీలక్ష్మి, వైద్యసిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శివ్వంపేటలోని కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు పైడి శ్రీధర్‌గుప్తా, అశోక్, కల్లూరి వెంకటేశ్, గౌరీశంకర్, కొండల్, షేక్‌అలీ ఎంపీఓ తిరుపతిరెడ్డి, వైద్యురాలు సాయిసౌమ్య, సంధ్య తదితరులు ఉన్నారు.

అల్లాదుర్గం(మెదక్): పేదల కళ్లల్లో కంటి వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. మండలంలోని గోల్లకుంట తండాలో కంటి వెలుగును ప్రారంభించారు. కార్యక్రమంలో టెలికాం అడ్వైజరీ కమిటీ జిల్లా సభ్యులు కాశీనాథ్, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, సర్పంచ్‌లు అంజయ్య యాదవ్, సోనిరాథోడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చెన్నాయిపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ బాలమణి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సింధు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ సిద్దిరాములు, నాయకులు తదితరులున్నారు.

కొల్చారం(నర్సాపూర్): కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి 'కంటి వెలుగు' పథకంతో ప్రతీ ఒక్కరికి కంటి సమస్యలు తీరనున్నాయని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఏటిగడ్డ మాందాపూర్‌లో కంటి వెలుగును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ, జెడ్పీటీసీ మంజుల, మేఘమాల, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయనిర్మల, పై గ్రామాల సర్పంచ్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, కిష్టయ్య, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి, వైద్యాధికారి రమేశ్, రంగంపేట సీహెచ్‌ఓ సుదర్శన్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

దండుపల్లిలో ముగిసిన కంటి వెలుగు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని దండుపల్లిలో కంటి వెలుగు పథకం సోమవారం ముగిసింది. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అరుంధతి మాట్లాడుతూ.. 442 మందికి చూడగా, వీరిలో 207 మందికి రీడింగ్ అద్దాలు, 44 మందికి దూరపు చూపు అద్దాలకు ఆర్డర్ చేయడం, చికిత్స కోసం 31 మందిని గుర్తించినట్లు తెలిపారు. కాగా కొండాపూర్‌లో నేటి నుంచి ప్రారంభమయ్యే కంటి వెలుగు కేంద్రం వద్ద జెడ్పీ డిప్యూటీ సీఈఓ సుభాషిణి, మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అరుంధతి, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్ని ఏర్పాట్లను పరిశీలించారు. వీరి వెంట కార్యదర్శి శ్రీధర్, ఎఎన్‌ఎంలు, ఆశలు ఉన్నారు.

నేతాజీ ఆశయసాధనకు కృషి చేయాలి

జిల్లా వ్యాప్తంగా సోమవారం నేతాజీ సుభాశ్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలోని విగ్రహాలకు, పాఠశాలల్లోనూ నేతాజీ చిత్రపటాల వద్ద పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ నేతాజీ ఆశయసాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు.


రామాయంపేటలో నేతాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ కార్యకర్తలు


నర్సాపూర్: నేతాజీ చిత్రపటం వద్ద ..


మనోహరాబాద్(తూప్రాన్): కాళ్ళకల్‌లో..


పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో..


అల్లాదుర్గం(మెదక్): జెడ్పీ పాఠశాలలో..


చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో..